ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 06.08.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. నీట్. తదితర అంశాలపై విపక్షాల నిరసనల మధ్య ఈ ఉదయం 11 గంటలకు సమావేశమైన లోక్ సభ మధ్యాహ్నం 2 గంటలకు, రాజ్యసభ 12 గంటలకు వాయిదా పడ్డాయి.

2. భారతదేశంలో కథన రీతులకు ఘన చరిత్ర ఉందని , అత్యుత్తమ నైపుణ్యం కలిగిన సృజనశీలురకు భారత్ పట్టుగొమ్మ అని నెట్ ఫ్లిక్స్ కో-సీఈవో తో జరిగిన భేటీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు.

3. దేశంలోని 50 లక్షల మందికి పైగా పిఎం సూర్యఘర్ ముప్తి బిజీలి యోజన కింద లబ్దిపొందారని పునర్ వినియోగ ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారు.

4. పాకిస్తాన్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్ ప్రజలకు సంఘీభావం తెలుపుతూ నిన్న యునైటెడ్ కింగ్డమ్ బ్రాడ్ ఫోర్డ్ లో బ్రిటిష్ కాశ్మీరీ డయాస్పొర సభ్యులు ప్రదర్శన నిర్వహించారు.

**LS - ADJOURN**

నీట్, తదితర అంశాలపై విపక్ష సభ్యుల నిరసనల మధ్య ఉదయం 11 గంటలకు పప్రారంభమైన లోక్ సభ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడింది. నీట్ అంశంలో విద్యార్థులకు వ్యతిరేకంగా పోలీసులు వ్యవహరించి తీరు పట్ల నిరసనలు తెలియజేస్తు లోక్ సభలో విపక్షాలు గందరగోళం సృష్టించడంతో సభ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడింది. హిరోషిమా

నాగసాకి అణు విస్ఫోటనంలో మృతి చెందిన వారికి సభ్యులు నివాలులు అర్పించారు.  81 ఏళ్ల క్రితం జరిగిన ఈ విషాధకర సంఘటనలో లక్షలాది మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని, అణ్వాయుధాల వల్ల కలిగే తీవ్రమైన ప్రమాదాన్ని ఈ సంఘటన ప్రపంచానికి వెల్లడించిందని స్పీకర్ ఓం బిర్లా అన్నారు. విధ్వంసాన్ని సృష్టించే అణ్వస్త్ర వ్యాప్తిని నిరోధించి శాంతి స్థాపనకు భారత్ కట్టుబడి ఉందని ఈ సందర్భంగా స్పీకర్ ఓం బిర్లా పేర్కొన్నారు.

బైట్ ... ఓం బిర్లా, స్పీకర్

తదనంతరం క్వచ్చన్ అవర్ మొదలుపెట్టేందుకు స్పీకర్ ప్రయత్నించగా, నినాదాలు మొదలు పెట్టిన విపక్ష సభ్యులు హోం మంత్రి అమిత్ షా పోలీస్ చర్యల గురించి ప్రకటన వెలువరించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ సమావేశాలను సహేతుకమైన చర్చలకు వినియోగించుకోవాలని ఈ సందర్భంగా ఓం బిర్లా సభ్యులను కోరినప్పటికి పెడచెవిన పెట్టడంతో లోక్ సభ ఈ మధ్యాహ్నం 2 గంటలకు వాయిదా పడింది.

NSD

**RS - ADJOURN**

నీట్ అంశంపై నిరసనలు చేస్తున్న విద్యార్థుల పట్ల పోలీసులు దురుసుగా ప్రవర్తించారంటూ ఆరోపిస్తున్న విపక్షాలు పలు ఇతర అంశాలపై నిరసన తెలియజేస్తూ గందరగోళం సృష్టించడంతో ఈ ఉదయం సమావేశమైన రాజ్యసభ మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా పడింది. ఉదయం 11 గంటలకు సమావేశాలు ప్రారంభమైనప్పుడు వాణిజ్య, పరిశ్రమలు, రసాయనాలు, ఎరువుల శాఖల మంత్రులు సభకు పత్రాలు సమర్పించారు. అనంతరం ఛైర్మన్ సీపీ రాధాకృష్ణన్ జీరో అవర్ ప్రారంభించగా, ప్రతిపక్ష సభ్యులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సభ్యులు హుందాగా ప్రవర్థించి ముఖ్యమైన అంశాలను చర్చించాలని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజీజు విజ్ఞప్తి చేశారు.అయితే విపక్షాల నిరసనలు కొనసాగడంతో ఛైర్మన్ సభను మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు.

NSD

**MORN NETFLIX - PM**

నెట్ ఫ్లిక్స్ ఎంట ర్ టైన్మెంట్ సంస్థ సహ సీఈవో టెడ్ సరాన్డోస్ ప్రధానమంత్రి నరేంద్రమోడీతో న్యూఢిల్లీలో సమావేశమయ్యారు. భారతదేశంలో కథన రీతులకు , కథలను చెప్పే ప్రక్రియకు ఎంతో ఘనమైన చరిత్ర ఉందని , అత్యుత్తమ నైపుణ్యం కలిగిన సృజనశీలురకు భారత్ పట్టుగొమ్మ అని మోదీ అన్నారు. గ్లోబల్ కంటెంట్ క్రియేషన్ కు భారత్ సరియైన వేదిక కాగలదని చెప్పారు.

**బైట్ ... నరేంద్రమోదీ, పీఎం**

భారత్ మీడియా వినోద రంగాన్ని మరింత బలోపేతం చేసి , ప్రపంచ అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని NETFLIX co CEO అన్నారు. IICT - ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్రియేటివ్ టెక్నాలజీస్ సంస్థ, NFDC ల భాగస్వామ్యంతో నెట్ఫ్లిక్స్ ఇండియా స్టోరీ టెల్లింగ్ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు ఈ సందర్భంగా సంస్థ ఈ సందర్భంగా సారండోస్ చెప్పారు.

NSD

**JOSHI- CII CONFERENCE**

దేశంలోని 50 లక్షల మందికి పైగా పిఎం సూర్యఘర్ ముఫ్తి బిజిలీ యోజన లబ్దిపొందారని నూతన పునర్ వినియోగ ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి చెప్పారు. న్యూఢిల్లీలో ఏర్పాటైన సిఐఐ అంతర్జాతీయ ఇంధన సదస్సు ఎగ్జిబిషన్ ను ఉద్దేశించి ఈరోజు ప్రసంగించిన మంత్రి 19 లక్షలకు పైగా కుటుంబాలు జీరో విద్యుత్ బిల్లులను అందుకుంటున్నాయని, మరో 12 లక్షలకు పైగా కుటుంబాలు అధిక విద్యుత్ ను విక్రయించి 421 కోట్ల రూపాయలను ఆర్జించారని చెప్పారు. ఇంధన రంగంలో తలెత్తే సమస్యలను, అందివస్తున్న నూతన అవకాశాలను గురించి చర్చించేందుకు ప్రభుత్వం భాగస్వామ్య పక్షాలతో నిరంతరం సంభాషిస్తోందని ప్రహ్లాద్ జోషి తెలియజేశారు.

NSD

**జార్ఖండ్ నిరసనలు**

జెపిఎస్సీ, జెఎస్ఎస్సీ పరిక్షల నిర్వహణలో అక్రమాలు చోటుచేసుకున్నాయంటూ జార్ఖండ్ రాష్ట్ర విద్యార్థులు చేపట్టిన నిరసనలు మరింత ఉధృతమయ్యాయి. ఈరోజు రాష్ట్ర శాసనసభ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. నాలుగు రోజులుగా నిరాహార దీక్ష చేపట్టిన దేవేంద్రనాథ్ మహతోకు మద్దతు తెలియజేస్తూ ఐదుగురు నిరసనకారులు ఆ పార్టీలో చేరారు. నిరశన దీక్ష వల్ల మహతో రక్తపోటు, రక్తంలో చక్కర శాతం పడిపోవడంతో ఆయన ఆరోగ్యం పట్ల ఆందోళన వ్యక్తమవుతోంది. మరోవైపు, జార్ఖండ్ రాష్ట్రంలో జెపిఎస్సీ, జెఎస్ఎస్సీ పరీక్షల నిర్వహణలో అక్రమాలు చోటు చేసుకుంటున్నట్లు వస్తున్న వార్తల పట్ల కాంగ్రెస్ నేత రాహుల్ గాంధి మౌనం వహించడాన్ని బిజెపి తప్పుపట్టింది.

NSD

**SUSHMA SWARAJ TRIBUTES;**

మాజీ విదేశాంగ మంత్రి , భారతీయ జనతా పార్టీ నాయకురాలు స్వర్గీయ సుష్మా స్వరాజ్ వర్ధంతి సందర్భంగా లో క్ స భ స్పీకర్ ఓం బిర్లా ఆమెకు నివాళులర్పించారు. అద్భుతమైన వాగ్ధాటి, అద్వితీయ నాయకత్వం దేశ ప్రయోజనాల పట్ల అంకిత భావాలతో సుష్మ స్వరాజ్ దేశ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకున్నారని సోషల్ మీడియా పోస్ట్ ద్వారా బిర్లా నివాళులు అర్పించారు. సున్నితమైన వ్యవహార శైలికి, నిరాడంబరతకు పేరు పడ్డ సుష్మా స్వరాజ్ దేశం పట్ల, ప్రభుత్వం పట్ల, మాతృ సంస్థ పట్ల భక్తితో కర్తవ్య దీక్షలో ముందుండేవారని, క్రమశిక్షణ మొక్కవోని ఆత్మవిశ్వాసంతో తాను పనిచేసిన రంగంలో బలమైన ముద్ర వేశారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా నివాళి సందేశంలో పేర్కొన్నారు. విదేశాంగ శాఖను సామాన్య ప్రజలకు చేరువ చేయడంలో సుష్మా స్వరాజ్ చూపిన ప్రతిభ చిరస్మరణీయమని పేర్కొన్నారు.

NSD

**UK - POJK PROTEST**

పాకిస్తాన్ ఆక్రమిత జమ్మూ కాశ్మీర్ ప్రజలకు సంఘీభావం తెలుపుతూ నిన్న యునైటెడ్ కింగ్డమ్ బ్రాడ్ ఫోర్డ్ లో బ్రిటిష్ కాశ్మీరీ డయాస్పూర సభ్యులు ప్రదర్శన నిర్వహించి , జాయింట్

అవామీ యాక్షన్ కమిటీ జేఏఏసి డిమాండ్లకు మద్దతు తెలియజేశారు. పౌరుల ప్రాథమిక హక్కులు పౌర స్వాతంత్రం గౌరవాలను కాపాడాలని నినాదాలు ప్లకార్డుల ప్రదర్శన చేశారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్లో దిగజారుతున్న మానవ హక్కుల పట్ల ప్రపంచ దృష్టిని ఆకర్షించేందుకు తాము ర్యాలీని చేపట్టామని నిర్వాహకులు తెలిపారు గత రెండు నెలల్లో భద్రత దళాలు స్థానిక ప్రజలపై చేసిన దౌర్జన్యం వల్ల అనేకమంది మరణించారని ప్రజలు విపరీతమైన భయాందోళనలకు గురవుతున్నారని అన్నారు.

NSD

**INDIAN VESSELS - HORMUZ**

పార్లమెంట్ లో లేవనెత్తిన ప్రశ్నకు సమాధానమిస్తూ, పశ్చిమాసియాలో తీవ్రమైన సంఘర్షణ పరిస్థితులు నెలకొన్న సమయంలోను మన దేశానికి చెందిన 60 వాణిజ్య నౌకలు హార్మూజ్ జలసంధి గుండా సురక్షితంగా ప్రయాణించాయని ప్రభుత్వం తెలియజేసింది. రోజుకు 24 గంటలు పని చేసిన విపత్తు నిర్వహణ వ్యవస్థ వేలాది ఫోన్ కాల్స్ కు, ఈ మెయిల్స్ కు బదులు ఇచ్చిందని వెల్లడించింది.

NSD

**REV REDDY - TELANGANA**

తెలంగాణలో ఆహార కల్తీ కేసులు భారీగా పెరుగుతుండడం పట్ల కేంద్ర మంత్రి జీ కిషన్ రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అక్రమ వ్యాపారులు కృత్రిమ రంగులు , టాల్కం పౌడర్, రైస్ బ్రాన్ ఆయిల్ వంటిది మసాలా దినుసుల్లో కలిపి వాటి రంగు , బరువు, ధరలను పెంచేందుకు ప్రయత్నిస్తున్నారని చెప్పారు. ప్రజారోగ్యంతో ముడిపడిన సమస్య అయినందువల్ల ప్రభుత్వం వెంటనే ఈ చర్యలకు పాల్పడే వారిపై తక్షణ కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి డిమాండ్ చేశారు.

NSD

**వాతావరణం**

ఉత్తరాఖండ్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, గంగాపరివాహక ప్రాంతం, ఒడిస్సా, మధ్య మహారాష్ట్ర, కొంకణ్, గోవాల్లో ఈరోజు భారీ నుంచి అతి భారీ వర్షం పడే అవకాశం ఉందుంటూ భారత వాతావరణ శాఖ ఐఎండీ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. హర్యానా, చండీగడ్, బీహార్, చత్తీసగడ్, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, ఈశాన్య బారతదేశంలోని కొన్ని ప్రాంతాలు, అండమాన్ నికోబార్ ద్వీపాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటన తెలియజేసింది. ఇక, జమ్మూ కాశ్మీర్, ఆంధ్రప్రదేశ్, కేరళ, మాహే, లక్ష్యద్వీప్, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కరైకల్ లో ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో వాన కురియవచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది.

NSD

**BSP MLA DEATH**

ఉత్తరప్రదేశ్ శాసనసభలో ఏకైక బీఎస్పీ ఎమ్మెల్యే ఉమా శంకర్ సింగ్ సుదీర్ఘ అస్వస్థత అనంతరం నిన్న రాత్రి స్వర్గస్తులయ్యారు. ఆయన మృతి పట్ల రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ సంతాపం తెలియజేశారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ఎమ్మెల్యే మృతి పట్ల సంతాపం తెలియజేశారు.

NSD

**U20 ATHLETICS CHAMPIONSHIP**

అమెరికా యూజీన్ లో జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్స్ U20 చాంపియన్ షిప్ పోటీల్లో భారత జావెలిన్ త్రోవర్స్ ఆశిశ్ యాదవ్, టి. ధరణిదరణ్, డిస్కస్ త్రోవర్ అమానత్ కాంబోజ్ తమతమ విభాగాల్లో ప్రతిభ చూపి ఫైనల్ రౌండ్ లోకి ప్రవేశించారు.

NSD

**BHUVNESH : SAPNA DPP 06.08.2026**
**LS - ADJOURN**

Lok Sabha has been adjourned till 2:00 PM following opposition ruckus over several issues, including alleged police action during students' protest over NEET issue. When the House met at 11 AM, Lok Sabha paid tributes to the victims of the atomic bombings of Hiroshima and Nagasaki. Lok Sabha Speaker Om Birla stated that today marks 81 years of the tragic

atomic bombings of Hiroshima and Nagasaki in Japan. He said that on 6th and 9th of August, atomic bombs were dropped on these two cities, resulting in the deaths of lakhs of innocent civilians, and leaving countless others injured. Mr Birla said that the world, for the first time, came to know about the devastating impact of nuclear weapons after this incident. The Speaker said that the House reiterates its commitment to a world free of weapons of mass destruction and resolves to work collectively to eliminate nuclear weapons and ensure global peace and harmony.

**(Byte - Om Birla)**

The House also observed silence in memory of the victims of the atomic bombings of Hiroshima and Nagasaki. After that, Mr Birla tried to take up the Question Hour, but the opposition members raised the issue of alleged police action during students' protests. The opposition members were demanding a statement from Union Home Minister Amit Shah on alleged police action during students' protests. The Speaker said, Question Hour is an important part of the proceedings, which provides every member an opportunity to raise issues.

**(Byte - Om Birla)**

Mr Birla added that Parliament is meant for discussion, for raising questions, and for meaningful exchange of ideas. As the pandemonium continued, the Lok Sabha was adjourned till 2:00 PM.

**<><>DIPENDRA/ANAND/1130**

**BHUVNESH : SAPNA DPP 06.08.2026**

**RS - ADJOURN**

Rajya Sabha has been adjourned till 12:00 noon following opposition ruckus over several issues, including alleged police action during students' protest over NEET issue. When the House met at 11 AM, the Ministers laid papers on the table of the House. The reports of the department-related Parliamentary Standing Committee on Commerce, Industries, and Chemical and Fertilisers were tabled in the House. After that, Chairman C P Radhakrishnan took up Zero Hour amid opposition uproar. Some of the members raised issues of urgent importance. Parliamentary Affairs Minister Kiren Rijiju said that every Member of the House is expected to maintain decorum and speak about relevant issues. He said, during the speech, a member can express views freely, but it should be in an orderly and meaningful manner.

**(Byte - Kiren Rijiju)**

However, due to opposition uproar, the Chairman adjourned the House till 12 noon.

**<><>DIPENDRA/ANAND/1148**

**PM - CO-CEO OF NETFLIX**

Prime Minister Narendra Modi met the Co-CEO of Netflix, Ted Sarandos in New Delhi. The Prime Minister said in a social media post that India has a rich tradition of storytelling and an extraordinary pool of creative talent, which can be leveraged to strengthen the country's position as a global hub for content creation. Mr Modi said that they discussed the immense potential of India's media and entertainment sector.

**[S/B - PM MODI ON CONTENT - 27 SECS]**

Meanwhile, Netflix India has said, the two leaders discussed their shared vision of taking India's media and entertainment industry to the global stage. The streaming platform also announced the launch of the Netflix India Storytelling Initiative, an investment aimed at nurturing the next generation of India's creative talent through skilling and education partnerships with the Indian Institute of Creative Technologies (IICT) and the National Film Development Corporation.

**BHUVNESH DP-I 06-08-2026**

**JOSHI- CII CONFERENCE**

Union Minister of New and Renewable Energy Pralhad Joshi today said that the PM Surya Ghar Muft Bijli Yojana has crossed fifty lakh beneficiary households in India. Addressing the CII International Energy Conference and Exhibition in New Delhi, the Minister highlighted that currently nineteen lakh households are receiving zero electricity bills. Mr Joshi said that with the scheme, over twelve lakh households have earned four hundred and twenty-one crore rupees by selling the surplus electricity. Talking about the non-fossil capacity, he said that the country is well on the path to achieve the target of 500 gigawatts by 2030. He also reaffirmed the government's commitment to maintaining close dialogue with industry stakeholders to address sector challenges and pursue new opportunities.

**BYTE - JOSHI**

**<><>SAMARTH/AMAN/1149 HRS**

**TRIPTI MP-I 06-08-2026**

**INDIAN VESSELS - HORMUZ**

The Government has said that 60 merchant vessels carrying cargo were safely moved through the Strait of Hormuz despite the heightened security situation in the West Asia region. Replying to a question in Parliament, the government also disclosed that 3,972 Indian seafarers were repatriated from the Gulf region, while a round-the-clock crisis management system handled tens of thousands of distress calls and emails. The government's response highlights India's maritime response during the ongoing West Asia crisis, underscoring how New Delhi managed to keep one of the country's most critical trade arteries functioning even as tensions threatened shipping through the Strait of Hormuz. The strategic waterway connects the Persian Gulf to the Gulf of Oman and the Arabian Sea, and serves as the world's most critical maritime chokepoint for energy supplies.

**CHIRAG/NET/0745**

Serbian emergency services are battling multiple wildfires across the country as strong winds, extreme heat and prolonged drought continue to fuel dangerous fire conditions. The most severe blaze is burning in the Deliblato Sands protected nature reserve in northeastern Serbia, where approximately 300 hectares of pine forest have been destroyed. Serbia's public broadcaster yesterday reported that a fire extinguished in the Deliblato Sands about 10 days ago flared up again after ground-level embers were fanned by strong winds. The blaze, in the southern Banat region about 60 km east of Belgrade, had not yet been brought under control. Serbian Interior Ministry said it had committed all available personnel and equipment. Meanwhile, emergency services continued to battle several other fires across the country. The Republic Hydrometeorological Service (RHMZ) has forecast maximum temperatures of 35-40 degrees Celsius today, with tropical nights expected in Belgrade and the northern province of Vojvodina.

<><>**RUPESH/IANS/1111HRS**

**BHUVNESH :: GOPAL DP-I 06.08.2026**

**BSP MLA DEATH**

Umashankar Singh, Bahujan Samaj Party's MLA in Uttar Pradesh passed away last night after a prolonged illness. He was lone legislator in the 403-member Uttar Pradesh assembly from Rasada constituency of Ballia district. Singh was undergoing treatment for a brain tumour and died at a private hospital in Delhi. Uttar Pradesh Chief Minister Yogi Adityanath condoled the MLA's demise.

**<><><>SUSHIL CHANDRA TIWARI/LUCKNOW/MAIL/0959HRS**

**BHUVNESH DP-II 06-08-2026**

**U20 ATHLETICS CHAMPIONSHIP**

India's javelin throwers Ashish Yadav and T Dharanidharan, along with discus thrower Amanat Kamboj, secured places in the final rounds of their respective events at the World Athletics U20 Championships in Eugene, USA. Ashish delivered an impressive performance, topping the men's javelin Group A qualification with a throw of 69.87m. He finished second overall behind South Africa's title favourite, Jan-Hendrik Heymans, who led Group B with a throw of 76.02m. The 19-year-old Yadav boasts a personal best and season's best of 74.49m. T Dharanidharan also advanced to the final, clinching the 12th and final qualifying spot overall. He finished fifth in Group B with a best throw of 68.07m. In women's discus throw, Amanat produced a season's best throw of 52.58m to finish sixth in Group A qualification round and take the 12th and last available spot to sneak into the finals.

<><><>**RUPESH/PTI/1139HRS**